శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివృద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుబాయ్‌లో ప్రారంభించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. భీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి హెచ్‌టిటిపిఎస్://ఏపిఎన్ఆర్‌టిఎస్.ఏపి.జిఓవి.ఇన్/ఇన్స్యూరెన్స్ వెబ్ సైట్‌ను సందర్శించగలరు.

**మరిన్ని వివరాలకు:** 24/7 హెల్ప్లైన్ నెంబరు 8632340678, వాట్సాప్: 8500027678లో సంప్రదించగలరు.

## కండలేరులో 59.530 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), అక్టోబరు 25, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయం నాటికి 59.530 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1540 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా, జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 3310 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 50 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, ఎస్‌కెఎఫ్ఎఫ్ ఎస్కేప్స్ ద్వారా 1500 క్యూసెక్కుల చొప్పున మొత్తం 4900 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి : ప్రజలు కూడా సహకరించాలి : జిల్లా కలెక్టర్



**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త** బంగాళాఖాతం లో ఏర్పడిన అలుపెట్టడం కారణంగా భారీ సైక్లోన్ వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావసకేంద్రాన్ని శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ సైక్లోనుకు సంబంధించి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష కూడా నిర్వహించడం జరిగిందన్నారు గత పది సంవత్సరాల్లో ఈ సైక్లోన్ కారణంగా ఏఏ ప్రాంతాలు పూర్తిస్థాయిలో ఎఫెక్ట్ అయ్యాయో వాటిని పరిశీలించి ఆ సమయంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలను కూడా పరిశీలించి తగు చర్యలు చేపట్టేలా ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న పునరావస కేంద్రాలు ఆదివారంలోగా నీరు విద్యుత్ మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా సంబంధిత అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు రానున్న భారీ సైక్లోన్ కారణంగా 114 గ్రామాలు ఎఫెక్ట్ అయ్యే అవకాశం ఉందని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు ప్రధానంగా ఈ పునరావస కేంద్రాలకు 75 సంవత్సరాలు దాటిన వృద్ధులు గర్భవతులు బాలింతల ను తరలించేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రధానంగా ఈ సైక్లోన్ వచ్చిన సమయంలో పాలు కూరగాయలు అవసరం అవుతాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని 114 గ్రామాలకు సంబంధించి ది సెంట్రలైజ్ మార్కెట్ ఏర్పాటు చేసేలా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా ఆయన తుఫాను పునరావస కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈవో మోహన్ రావు నెల్లూరు ఆర్డిఓ నాగ సంతోషి అనూష, తహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

## సజావుగా ఓటర్లు ఓటు హక్కు వినియోగం

**- అన్ని పోలింగ్ బూత్ లలో అన్ని వసతులు కల్పించాలని**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫారం 6లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ బూత్‌ల మార్పు గురించి అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీలు ముందస్తుగా తెలపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్, టిడిపి రసూల్, వైఎస్ఆర్‌సిపి వెంకట శేషయ్య, బీఎస్పీ శ్రీరామ్, బిజెపి శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చంద్రబాబు పేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారు

- పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. 86 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు పంపిణి
- కోవూరు నియోజకవర్గంలో 17 నెలలలో 473 మంది అనారోగ్య పీడితులకు 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం
- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షలు అందించాం
- ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని పేద ప్రజల బాధలు అర్థం చేసుకున్న మానవతావాదిగా అభివర్ణించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆనారోగ్య పీడితులకు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 18 విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 86 మందికి 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన మరో నలుగురికి 14 లక్షల 33 వేల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 17 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 473 మంది అనారోగ్య పీడితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం అందచేసినట్లు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షల సిఎంఆర్ఎఫ్ అందించామన్నారు.

- ఆసుపత్రి బిల్లులు చూసి భయపడి ఇక తమకు దిక్కెవరిని కుమిలి పోతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన లక్షలాది కుటుంబాలకు సిఎం చంద్రబాబు నాయుడు పెద్ద దిక్కుగా ఆదుకుంటున్నారన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించి, వారి ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి కోవూరు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్టం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మండల సమన్వయకర్తలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు మరియు తెలుగుదేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వేమిరెడ్డి దంపతులకు ఆహ్వానం



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు మూలాపేటలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పున: నిర్మాణ కార్యక్రమం ఈనెల 29న జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు శనివారం నగరంలోని వీపీఆర్ నివాసంలో ఇందుకు సంబంధించి కరపత్రాలను వేమిరెడ్డి దంపతులకు అందజేశారు. స్థానిక మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని సుమారు 16.7 కోట్ల రూపాయలతో దేవస్థానం పున:నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి స్వహస్తములతో శ్రీకారం చుడుతున్న పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించం

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త-విద్య :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షి ంచబోమని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పెర్కొన్నారు.శనివారం నగరంలోని స్థానిక వైసిపి సిటీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 28 వ తేదీ చేపట్టనున్న నిరసన పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు కేవలం 11 మెడికల్ కళాశాలలో ఉంటేఈ రాష్ట్రానికి ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు, పోరాటాలు చేపడుతున్నామని తెలిపారు.దీనిపై ప్రజల్లో ఎంతో వ్యతిరేకత ఉన్నప్పటికీ, మెడికల్ కళాశాలలను అమ్మేయాలనే దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు .మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలిపివేసే దిశగా.. వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఉధృతంగా సాగుతుందన్నారు.ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కి మంచి స్పందన వస్తుందన్నరు. నగరంలో కూడా ఈ కోటి సంతకాల సేకరణ 60 వేలు అనుకుంటే లక్ష దాటిపోయే పరిస్థితి కనిపిస్తుంది అన్నారు. 28 వ తేదీ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వి ఆర్ సి అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ప్రజలతో ర్యాలీ నిర్వహించి. జిల్లా కలెక్టర్ గారికి మెమొరండం అందజేయడం జరుగుతుందన్నారు.ఈర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మైనార్టీ భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వర రెడ్డి,కార్పొరేటర్లు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, కరీముల్లా, కామాక్షి దేవి, జయలక్షి ్మ, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, 4,5,11,52 డివిజన్ ఇన్ చార్జ్ లు సందాని, సుబ్బా రెడ్డి,మహేష్ యాదవ్, మహబూబ్ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశ్రమల స్థాపనకు అనుమతులను సకాలంలో మంజూరు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి పరిశ్రమలు,ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వెంటనే భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వసతి, విద్యుత్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

తొలుత పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పలు పరిశ్రమలకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 4912 అప్లికేషన్లు వివిధ శాఖల అనుమతుల కోసం నిర్వాహకులు దరఖాస్తు చేసుకోగా, 4778 దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించి అనుమతులు మంజూరు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. మిగిలిన అప్లికేషన్లు కూడా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఎస్ ఈ దేశ్ నాయక్, డిటిసి చందర్, పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

## శివలింగంపై పడగ విప్పిన జంటనాగులు



**మనుబోలు అక్టోబర్ 10 ప్రభాతవార్త** మనుబోలు మండలం చెర్లోపల్లి రైల్వేగేటు సమీపంలో ఉన్న శ్రీ విశ్వనాద స్వామి ఆలయంలో నాగుల చవితి పురస్కరించుకొని తెల్లవారు జామున ఓ అద్భుతం జరిగింది. రెండు నాగుపాములు శివలింగంపై పడగవిప్పి బుసలు కొట్టడాన్ని గమనించిన ఆలయ పూజారి గందర్ల శ్రీనివాసులు ఈ అద్భుత దృశ్యాన్ని వీడియా తీశారు. అదికాస్తా నెట్టింట వైరల్‌గామారింది. పండుగ రోజు జంట పాములు శివలింగంపై పడగవిప్పడం అందర్ని ఆశ్చర్యానికి గురి చేసింది. గతంలో కూడా ఇలాగే ఈ ఆలయంలో నాగుపాము శివలింగంపై దర్శనమిచ్చిన సంఘటనలు ఉన్నాయి. కానీ ఈ నాగుల చవితీ నాడు రెండు నాగుపాములు వచ్చి శివలింగంపై పడగవిప్పి బుసలు కొట్టి ప్రదక్షణలు చేశాయి. ఈ అద్భుత దృశ్యాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి పుట్టకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా బాధ్యతలు స్వీకరించిన వేమిరెడ్డి కోటారెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త - వైద్యం** మల్లన్నకు సేవ చేసుకునే అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి. శ్రీశైలంలో శనివారం ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి కోటారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల కృషి ఫలితంగానే తనకు శివయ్య సేవ చేసుకునే భాగ్యం దక్కిందన్నారు. దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవలో ఉన్న తాను శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆలయ అభివృద్ధికి పాటు పడతానన్నారు. సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పనకై కృషి చేస్తానన్నారు.

## గంజాయి స్మగ్లర్ల అరెస్ట్ - రూ. 1.20 లక్షల విలువచేసే 6 కిలోల గంజాయి స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 25, ప్రభాత వార్త:** ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తీసుకొచ్చి నెల్లూరులో విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సంతపేట సీఐ వైవి సోమయ్య ఆధ్వర్యంలో పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. గంజాయి అమ్మకాలను నిరోధించే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అదేశాల మేరకు సంతపేట సీఐ వై వి సోమయ్య, తన సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ప్రధాన రైల్వే స్టేషన్ పడమర మార్గం సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడటంతో అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా రూ. 1.20 లక్షలు విలువ చేసే 6 కిలోల గంజాయి ప్యాకెట్ల రూపంలో ఉండడాన్ని గుర్తించారు. సంతపేట కామాక్షి నగర్ కు చెందిన షేక్ మాభాష, ఆంధ్ర కేసరి నగర్ కు చెందిన బైరిపోగు శ్రీనులు చెడు వ్యసనానికి లోనై తమ అవసరాల కోసం ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని కిలో రూ. 5 వేలు వంతున కొనుగోలు చేసి నెల్లూరు నగరంలోరూ. 20000 వంతున అమ్ముతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో ప్రతిభ చూపిన సంతపేట సీఐ వైవి సోమయ్య, ఎస్సై జి బాలకృష్ణ, ఏఎస్ఐ జి శ్రీహరి, హెచ్ సీలు సుబ్బారావు, ప్రసాద్ కానిస్టేబుళ్లు అల్లా బక్షు, సురేంద్రబాబు, గోపి, సుదర్శన్ గౌడ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మత్స్యకారులు వేటకు వెళ్ళరాదు



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**భారీ వర్షాలు, ఈదురు గాలులు తీవ్రంగా వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు, ఆక్వా రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ సుధీర్, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ బాషా సూచించారు.ముఖ్యంగా మండలంలోని వెంకన్నపాలెం మత్స్యకారపాలెం, కోడూరు పంచాయతీ పరిధిలోని పాతపాలెం, నడిమపాలెం, ఈదరవారిపాలెం, వెంకటేశ్వరపాలెం, రవీంద్రపాలెం తదితర ప్రాంతాల మత్స్యకారులు వాతావరణ మార్పులపై దృష్టి ఉంచాలని ఆయన హెచ్చరించారు. గంటకు 70 నుంచి 100 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ సమయంలో చేపల వేటకు వెళ్లరాదని, సముద్ర తీర ప్రాంతాల నుంచి దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.చెరువుల కట్టలు బలపరచుకోవాలి, నీరు పొర్లిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, రొయ్యల మేత తగ్గించాలి, ఏరియేటర్లు నిరంతరం పనిచేస్తున్నాయో లేదో పరిశీలించుకోవాలి. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తమ ఆక్వా ట్యాంకులను రక్షించే చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ ఏడి చాంద్ బాషా మత్స్యకారులకు సూచించారు.ప్రాణ రక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలి వర్షం, గాలులు చల్లారేవరకు సముద్రానికి వెళ్ళొద్దు అని ఆయన పిలుపునిచ్చారు.

## మండల అధికారులతో ఆర్డిఓ సమీక్ష



**విడవలూరు,అక్టోబర్ 25 ప్రభాతవార్త :** రానున్న మంతా తుఫాన్ పట్ల మండల అధికారులు గ్రామాల్లో సమస్యలను తెలుసుకుంటూ పర్యవేక్షించాలని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో రానున్న తుఫాను పట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉన్న చెరువుల్లో నీటి నిల్వ ఏ పరిస్థితుల్లో ఉందని ఇరిగేషన్ అధికారులను,పెన్నా పొర్లు కట్ట కట్టుదిట్టం గురించి, లోతట్టు గ్రామాల ప్రజల పరిస్థితిని తహశీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి, ఇరిగేషన్ ఏఈ సురేష్ పాల్గొన్నారు.

## ఉపాధీ కూలీలు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలి

**సీతారామపురం అక్టోబర్ 25 ప్రభాతవార్త**



జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి ఈకెవైసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఎన్ఆర్ఇజిఎస్ ఉదయగిరి క్లస్టర్ ఏపిడి మృదులా తెలిపారు. సీతారామపు రంలోని ఉపాధీ హామి కార్యాలయంలో సిబ్బందితో ఆ మెసమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సీతారామపురం మండలంలో సుమారు 11 వేలకు పైగా జాబ్‌కార్డు కూలీలు ఉండగా వారిలో కేవలం 5700 మందికి మాత్రమే ఇకెవైసి చేయడం జరిగిందని, మిగిలిన 50 శాతం ఇకెవైసి చేయాల్సి ఉందని అన్నారు. క్షేత్రసహాయకులు వారి పరిధిలోని గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి ఇకెవైసి తప్పకుండా చేయాలన్నారు. మరో రెండు రోజులలో ప్రతి ఉపాధీ కూలీ తప్పనిసరిగి ఇకెవైసి చేయించుకోవాలన్నారు.ఇకెవైసి చేయించుకోని యడల జాబ్ కార్డు తొలగించ పడుతుందని భవిష్యత్తులో ఇకెవైసి చేయించుకోని కూలీలకు ఉపాధీపనులు కల్పించడం జరగద న్నారు.ప్రస్తుతం సీతారామపురం మండలంలో ఉపాధీహామి పనులు జరగడం లేదని కేవలం హౌసింగ్ పనులు మాత్రమే జరుగుతున్నాయని అన్నారు. ఉపాధీహామి పనులకు సంబందించి క్షేత్ర సహాయకులు తీర్మానాలు సిద్దం చేసుకొని అంచనా విలువలను వేయించి ఉపాధీ కూలీలకు పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇకెవైసి చేయించుకోవాల్సిన అభ్యర్దుల వివరాలు సచివాలయాలలో,పంచాయితీ కార్యా లయలలోని నోటీస్ బోర్డులలో అతికించామని చెప్పారు.ఏపిఓ శ్యామలాదేవి, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆలయ కరపత్రంలో బీజేపీకి చెందిన ట్రస్టుబోర్డు మెంబర్ పేరు ఎందుకు తొలగించారు



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీకి తగిన గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయమని బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరులోని శ్రీ భ్రమ రాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ముద్రించిన కరపత్రంలో బీజేపీకి చెందిన సిరిగిరి సత్యనారాయణ పేరు లేకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం నడుస్తుందన్న విషయాన్ని మల్లేశ్వర స్వామి ఆలయ అధికారులు మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా చేశారా లేక పొరపాటుగా ఇలా చేశారా అనే విషయాన్ని దేవాదాయశాఖ వివరణ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కూటమి కొన్ని ప్రాంతాలకే పరిమితమా తెలపాలన్నారు. నెల్లూరులో బీజేపీని కూటమిలో భాగస్వామిగా పరిగణిస్తున్నారా లేదా అన్నచర్చ నెల్లూరు ప్రజల్లో జరుగుతోందన్నారు.ఇలాంటి పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, జిల్లాలోని మంత్రులు ఇద్దరూ ఈ సమస్యపై దృష్టి సారించాలని రమేష్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## యూరియా కొరత లేదు.. ప్రతి ఎకరాకు అందిస్తాం: కోటంరెడ్డి

**నెల్లూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కార్యాల యంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణిపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుండి రైతు పక్షపాతి ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా యూరియా కొరత లేని పరిస్థితి నెలకొందని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఈ సీజన్ పంటకు గాను అగ్రికల్చర్ అధికారుల అంచనా ప్రకారం 2670 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటికే 490 మెట్రిక్ టన్నుల యూరియా పీఏసీఎస్ సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉందని వివరించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల యూరియా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు పరిమితి మోతాదులో యూరియా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ రావూరు శేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు పములుల ప్రదీప్,చింతా ప్రభాకర్‌రెడ్డి, గంగిజయరామిరెడ్డి, చెన్నారెడ్డి శ్రీని వాసులురెడ్డి, బైనబోయిన సుధాకర్ యాదవ్, అజయ్ కుమార్‌రెడ్డి, ఏఎంసీ డైరక్టర్లు సాయి లక్ష్మణ్, కాకుపల్లి శివకుమార్, సురేష్, భీమతాటి సుధాకర్, గునుకుల విజయలక్ష్మీ, శైలజ, ప్రసూన, ఏడీఏ శ్రీదేవి, ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాసులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమోహన్, పీఏసీఎస్ సీఈఓలు, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా నాగులచవితి వేడుకలు

**ఉదయగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని కుర్రపల్లి బీసీ కాలనీ నందు గ్రామంలో శనివారం ఘనంగా నాగుల చవితి వేడుకలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగదేవతను భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. పుట్టల వద్ద పాలు, సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మహిలలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని గ్రామం మొత్తాన్ని పండుగ వాతవరణంలో కళకళలాడే చేశారు. ఈ సందర్భంగా



భక్తులు కుటుంబ సౌఖ్యం, వ్యవసాయాభివృద్ది కోసం నాగదేవు డిని ప్రార్థించారు. గ్రామ పెద్దలు, యువత సంఘాలు పూజా కార్యక్రమాలను సమన్వయం చేశారు. పిల్లలు పాముల ప్రతి రూ పాలతో ఆట పాటలతో సందడి చేశారు. కుర్రపల్లి బీసీ కాలనీ నందు భక్తులు కాశీ నాయన ఆశ్రయంలో గల నాగుల పుట్టకు భక్తులు పూజలు చేశారు. భక్తులు ఉదయాన్నే తడి గుడ్డలతో పుట్టకు పాలు పోసి అనం తరం పొడి వస్త్రాలతో పుట్టను అలంకరించి సబ్జాలుమొకల కట్టి నువ్వుల పిండి తయారు చేసి సలిపిండి పుట్ట దగ్గర పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై వచ్చి వేడుకలను నిర్వహించడంతో సామరస్య వాతావరణం నెలకొంది.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా నాగులచవితి

**కలిగిరి, అక్టోబర్25, ప్రభాతవార్త;** పవిత్రమైన నాగుల చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు .నాగుల చవతి సందర్బంగా శనివారం మహిళలు పెద్ద ఎత్తున ప్రాత:కాలసమయంలో పుట్టదగ్గనస్నానాలు చేసి పుట్టకు (ఒడి) తడిసేవిదంగా నీరుపోయడం ఒడి పోయడం అంటారు .దానే పుట్టను పూజించడం అంటారు. అనంత రం పుట్టకు బక్తి శ్రద్దలతో దారం చుట్టి పూజిస్తారు. బక్తి శ్రద్దలతో ఇంటి వద్ద పూజలు అనంతరం పుట్టవద్ద నానుబ్రాలు మొల



కలు (సొద్దలు)పిండి దీపారాదనతో పుట్టవద్ద పూజలు చేశారు. తమ అనుకున్న మొక్కులు తీర్చాలని నాగేంద్రుని కోరుకున్నారు. ఈసందర్బంగా పుట్టలవద్ద మహిళాబక్తులు అధిక సంక్యలో పాల్గొనగా నవదంప తులు సైతం నాగుల చవితికి నిండు ఒక్కపొద్దులు ఉన్నారు. ఇది ఇలా ఉంటే నాగుల చవితినాడు ఒక్కపొద్దులు ఉండి నాగేంద్రుని వరములు కోరుకుంటే కోరిన వరములు తీరు స్తారని బక్తుల నమ్మకం.అదేవిదంగా ఇంటిలో ఉన్న ఇతి బాదలుతొలగిస్తారని, సంతానం లేనివారికి బిడ్డల ను ప్రసాదిస్తారని, పెళ్లిల్లు కాని వారికి నాగేంద్రునికి ఒక్క పొద్దుఉంటే పెళ్లిళ్ల అవుతాయని బక్తులు నమ్ము తారని పెద్దలు చెబుతుంటాను. ఆనమ్మ కాలతోనే బక్తులు, యువతీ యువకులు నాగుల చవితికి పర్వదినాన పెద్దఎత్తున ఒక్కపొద్దులు ఉంటారు.

## టిడిపి నేత శ్రీనివాసుల రెడ్డికి చెన్ను తిరిపాల్ రెడ్డి పరమార్శ

**గిలకపాడు(రాపూరు),అక్టోబరు25ప్రభాతవార్త**



మండలంలోని గిలకపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కేతా శ్రీనివాసుల రెడ్డిని శనివారం పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి పరమార్శించారు. శ్రీనివాసుల రెడ్డి తండ్రి కేతా లక్ష్మీనరసారెడ్డి గత నెలలోకాలం చేశా రు. అయితే ఆ సమయంలో తిరిపాల్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో శనివారం గిలకపాడు గ్రామంలోని శ్రీనివాసుల రెడ్డి నివాసానికి చేరుకోని ఆయన తండ్రి చిత్రపఠం వద్ద నివాళులర్పించి ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, చిలకా ప్రసాద్ రెడ్డి పలువులు తెలుగుదేశం పార్టీ కారకర్తలు వున్నారు.

## కోడూరు గిరిజన కాలనీలో పర్యటన

**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు కొత్తకోడూరు పంచాయతీ గిరిజన కాలనీని సందర్శించారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం తరపున సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు కాకుండా పార్టీ ప్రచారానికి ఉపయోగపడిందని విమర్శించారు. పేద గిరిజనుల సమస్యలు పరిష్కారమయ్యేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి

**- టీడీపీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు**

**వరికుంటపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అవరమైన పనులను గుర్తించి,ఆపనులను సద్వినియోగం చేసుకో వాలని టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పామూరుపల్లి గ్రామంలో సర్పంచ్ తెల్లగొర్ల సుశీల అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు మాట్లాడుతూ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన పనులు గుర్తించడం, ఆ పనులు గ్రామ అవసరాలు అనుగుణంగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అజాంఖాన్, టీడీపీ నేత తెల్లగొర్ల వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ యాప్, పురమిత్ర యాప్ లపై అవగాహన

**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కావలి పురపాలక సంఘం నందు రాష్ట మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ మరియు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణిల ఆదేశముల మేరకు మెప్మా సిబ్బందికి మునిసిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మన మిత్ర వాట్స్ అప్ సర్వీసెస్, ప్రజ్ఞా యాప్,పుర మిత్ర యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ఎల్ హెచ్ పి ప్రమోషన్ సెల్ బ్రోచర్ ని ఆవిష్కరించడం జరిగింది.మెప్మా యొక్క వివిధ రకాల సేవలు ప్రతి మహిళా తెలుసుకునే విధముగా మన మిత్ర వాట్స్ ఆప్ సేవలు రూపొందించబడినది. మెప్మా సేవలే కాకుండా అన్ని రంగాల సేవలను తెలుసుకోనే విధముగా రూపొందించడం జరిగింది. ప్రజ్ఞా యాప్ ద్వారా మెప్మా మహిళలు డిజిటల్ లిటరసీ మాడ్యూల్, ఫేవరెట్ కోర్సులు, స్కిల్ ఫోకస్ కోర్సులు అభ్యాసకుల శిక్షణ పురోగతి స్కోరింగ్ వివరాలు మొదలగునవి కోర్సులో శిక్షణ పొంది అభివృద్ధి చెందవచ్చు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఫణికుమార్, ఐ.బి.అంకయ్య , మెప్మా సిబ్బంది,పట్టణ సమాఖ్య పదాదికారులు, రిసోర్స్ పర్సన్స్, డిజి లక్ష్మీ మరియు హెల్త్ రిసోర్స్ పర్సన్స్,డి.ఆర్.పి జయశ్రీ పాల్గొనడం జరిగినది.



## మంతా తుఫాను పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కొడవలూరు, అక్టోబర్ 25 ప్రభాత వార్త** :మండలంలోని నార్త్ రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కావలి ఆర్డిఓ వంశీకృష్ణ మంతా తుఫాన్ ముందస్తు పరిశీలన చేశారు. మాట్లాడు తూ తుఫాన్ పట్ల మండల అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. హైస్కూల్ భవ నాన్ని శుభ్రపరిచి సిద్ధం చేయాలని ఆదేశించారు. రానున్న తుఫాన్ కు ఎదుర్కొనే విధంగా మండల అధికారులు సిద్ధంగా ఉండాలని వివరించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలలో పరిస్థితిని తెలుసుకుంటూ తెలపాలన్నారు. కార్యక్రమంలో జెడి సత్య వాణి, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, వీఆర్వో ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ పాల్గొన్నారు.



## ప్రయోగశాల సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలి

**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న కోవూరు నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఐదు మండలాల్లో ఉన్న పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య కిషోర్ అన్నారు. ఈ మేరకు శనివారం ప్రయోగశాలను ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ ఈ ప్రయోగశాలలో 2025– 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 3571 పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటివరకు 2300 పరీక్షలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ బి. జయపాల్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యతో పలు విష యాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో దిలీప్, తదితరులు ఉన్నారు.



## స్త్రీ శక్తి పథకం ద్వారా నూరు శాతం ఓఆర్

**రాపూరు, అక్టోబరు25ప్రభాతవార్త** రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కార్యక్రమంలో బాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసిలో నూరు శాతం ఓఆర్ వస్తున్నట్లు నెల్లూరు ఆర్టీసి రిజినల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన రాపూరులోని పారిశుద్యం కార్మికులకు,



ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఆయన రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు ఆయన సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి మంచి పేరు తెచ్చుకోవాలంటే పరిసరాలు పరిశుభ్రంగా వుండాలన్నారు. ఆర్టీసి స్వచ్ఛ రాపూరుకు మరిన్ని వసతులు ఇస్తామన్నారు. డిపో నుండి ఇతర ప్రాంతాలకు బస్సులు కోరరాని, కొత్త బస్సులు వచ్చిన తరువాత వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులకు నెల్లూరు జోన్‌లో 1600 మందికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈయన వెంట బిజెపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూదల పెంచలయ్య, తిరుపతి పార్లమంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షుడు కోండ్లపూడి రాఘవ రెడ్డి, నాయకులు గాలి అంకబాబు, ఆర్టీసి డిపో మేనేజర్ అనీల్ కుమార్, పలువురు సిబ్బంది వున్నారు.

## తుఫాను హెచ్చరికలు గిరిజన ప్రాంతాల్లో అప్రమత్తం

**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావం నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి కే.వెంకటేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా మాచర్లవారి పాలెం సచివాలయం పరిధిలోని మల్లికార్జునపురం,కోడూరు మత్స్యకారపాలెం రవీంద్ర పురం గ్రామంలో గిరిజనులు అధికంగా ఉన్నందున, వారికి తుఫాను హెచ్చరికలు మరియు జాగ్రత్త సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు, ఈదురు గాలులు, తుఫాన్ తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలకు సిద్ధంగా ఉండాలి. తీరప్రాంతం, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు రాత్రివేళ బయటకు వెళ్లకూడదు. విద్యుత్ తీగలు తెగి పోవ డం, చెట్లు కూలే ప్రమాదం వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు అవసరం అని సూచించారు.మండలంలోని అన్ని పంచాయతీలకు ముందస్తు సమాచారం చేరవేసినట్లు ఆయన తెలిపారు.మండల పరిషత్ పరిపాలన అధికారి, లక్ష్మణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి. స్థానిక దేశం నాయకులు తాళ్లూరు వెంకటరమణయ్య జీవరత్నం.పచ్చ మధు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ప్రజల భద్రత కోసం అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని అధికారులు తెలిపారు.



## మాదిగల రాజకీయ అవగాహనా సదస్సును జయప్రదం చేయండి



**సైదాదుపల్లి(రాపూరు),అక్టోబరు25ప్రభాతవార్త** డిసంబరు 4వ తేదిన మండల కేంద్రమైన రాపూ రు కచేరి ప్రాంగణంలో నిర్వహించే మాదిగల రా జకీయ అవగాహన సదస్సును విజయవంతం చే యాలని యంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి గోవిం దు రంగయ్య కోరారు. శనివారం ఆయన రా పూరు పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లి గ్రా మంలో యంఆర్‌పిఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ మాదిగలకు రాజకీయాలపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ప్రతి మాదిగ బిడ్డ ఈ మాదిగల రాజకీయ అవగాహనా సదస్సులో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యంఆర్‌పిఎస్ ఆధ్యక్షుడు ఏడ్దల నాగయ్య, మండల యంఆర్‌పిఎస్ నాయకులు శాసం శీనయ్య, గోపాలయ్య, పెద్ద మాదిగ ఎర్రయ్య, పోలయ్య కరిపం రమణ య్య, చంటియ్య, పలువురు యంఆర్‌పిఎస్ కార్యకర్తలు వున్నారు.

## వైకాపా నేతలకు మీడియా సమావేశాలకు అనుమతి లేదా?

**పోలీసుల తీరుపై కోడూరు వైకాపా నేత ఆవేదన**

**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**కోడూరులో రాజకీయ వేడి పెరుగుతోంది. తాజాగా వైకా పా నేతలకు ప్రెస్ మీటింగ్‌కి అను మతి లేదన్న పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల కోడూరు పంచాయతీలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించి, వైకాపా నేతలను విమర్శించారు. దీనికి సమాధానంగా వైకాపా నేతలు శనివారం మీడియా సమావేశం ఏర్పా టు చేయాలని నిర్ణయించగా, పోలీసులు ఫోన్ చేసి"మీడియా సమావేశాలు నిర్వహించరాదని" హెచ్చరిం చినట్లు సమాచారం.ఈ ఘటనపై వైకాపా నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీనేతలకు అనుమతులు ఇస్తారు. మాకు ఎందుకు ఇవ్వరు? ఇదేనా సమానత్వం?" అని బాధతో మీడియాతో ఫోన్లో ప్రశ్నించారు. కోడూరులో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలు మండల రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి

## గ్రామస్థుల అనుమతితోనే రోడ్డు నిర్మాణం

**- సోమిరెడ్డిపై బురద చల్లడం సబబు కాదు**



**వెంకటాచలం,అక్టోబరు 25, ప్రభా తవార్త:** కాకుటూరు లోనే శివాలయం పక్కన వేసిన సిమెంటు రోడ్డు నిర్మాణం గ్రామస్థుల అనుమతి తోనేవేయడం జరిగిందని డబ్బు గుంట సురేంద్ర తెలి పారు. శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడు తూ 1980లో అల్లూరు శంకర్‌రెడ్డి అప్పటి ఆలయ ధర్మకర్త అయిన డబ్బుగుంట రమణయ్యకి 0.48సెంట్లు డాక్యుమెంట్ నెంబర్ 23/1980 సెప్టెంబర్ 11 రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.రైతులు పొలాల్లోకి వెల్లడానికి 1988 లో అప్పటి ఆలయ ధర్మకర్త తన తండ్రి అయిన డబ్బుగుంట రమణయ్య 63/ఏ/1 దారి ఇవ్వడం జరిగిందన్నారు.అప్పట్లో అది మట్టి బాటగా ఉండేదన్నారు.పొలాలను పెంచల్రెడ్డి అనే వ్యక్తి కొను గోలు చేసి చదర భూమిలో ఫ్లాట్లు వేయగా దారి కోసం మట్టి రోడ్డుపై సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు.ఈ మేరకు ఈ నెల 17న పార్టీలకతీతంగా గ్రామస్థులు సిమెంట్ రోడ్డు వేసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో గ్రామస్థుల సహకారంతో సిమెంట్ రోడ్డు వేయడం జరిగిందన్నారు.ఇందులో ఎవ్వరు వ్యక్తిగత స్వార్థం లేదన్నారు.ఆలయ భూమిని ఆక్రమించి రోడ్డు వేసారని చెప్పడం లో ఎంత మాత్రం వాస్తవం లేదన్నారు సోమిరెడ్డి,తనయుడు రాజగోపాల్ రెడ్డి పై ముడుపులు అందాయని ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు.ఇది కేవలం రాజకీయ మత్లబు తప్ప వాస్తవం లేదని తెలిపారు.డబ్బుగుంట సురేంద్ర,డబ్బుగుంట వెంకట గౌతమ్ తెలిపారు.

## బాలకృష్ణకు 2 లక్షల 98 వేలు సీఎం సహాయనిధి

**విడవలూరు,అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మండలంలోని రామచంద్రపురం పంచాయతీకి చెందిన పొన్న పూడి బాలకృష్ణ కొంతకాలం నుండి అనారోగ్యంగా బాధపడుతూ ఉండేవాడు కోవూరు శాసన సభ్యు రాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే చొరవతో బాధితుడకు రెండు లక్షల 98 వేల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే నివాసంలో ఆమె చేతుల మీదగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకా రులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కి మత్స్యకారులంటే ఎంతో అభిమానం, ఏ సమస్య అయినా తెలిపిన వెంటనే పరిష్కారం చేసే గొప్ప మనసున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని కొని యాడారు. ఈరోజు అన్ని విధాలుగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేసి ప్రజల ఆదరభిమానాలని పొందుతున్నారు. ప్రశాంతి రెడ్డి లాంటి ఎమ్మెల్యే ను ఎన్నడూ చూడలేదు చూడబోమని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరిణి నీటి సంఘం అధ్యక్షులు ఆవుల రవిచంద్ర, టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆవుల రవీంద్ర, ఐ టి డి పి మండల ఉపాధ్యక్షులు కడియాల రాము, వావిళ్ళ వెంకటరత్నం, కుమారి ప్రభాకర్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిన్ని బాబు, ఆముదాల వెంకటేశ్వర్లు, కోడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## భకిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**కలువాయి అక్టోబర్ 24 ప్రభాతవార్త**



నాగుల చవితి పండుగ పురస్కరించుకొని కలువాయి మండలంలో వాడవాడల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల పుట్టవద్ద భక్తులకు ఉపవాసాలతో స్వామి వారికి నివేదనలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇంగులో భాగంగా కలువాయి గ్రామ దేవత శ్రీ కలువాయమ్మ దేవస్థానానికి అనుసందానమైన పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉండే నాగుల బండ వద్ద వేకోజామున నుండి మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు.

## వైయస్సార్ సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త: ప్రభుత్వం తీసుకున్న తప్పుడు విధానాలు, మెడికల్ కళా శాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 28వ తేదీన నిర్వహించబోవు వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం కార్యక్రమంకు



సం బంధించిన పోస్టర్ ను కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, కావలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి వైసీపీ కార్యాలయం నందు శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి మరియు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, మాజీ కౌన్సిలర్లు కనపర్తి రాజశేఖర్ ,షాహుల్ హమీద్,కలికి శ్రీనివాసులు రెడ్డి,గుడ్లూరు మాల్యాద్రి , ఏగూరు చిన్న పుల్లయ్య , వైసిపి నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి,చిరంజీవి రెడ్డి, పవిత్రన్, ఆర్ కె. కృష్ణారెడ్డి ,పుల్లా శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మణ్ ,గుర్రం వెంకటేశ్వర్లు,జలదంకి కొండయ్య, కోదండం ,కొండా స్కై లాబ్,రేమాల గోవిందరెడ్డి, అబ్దుల్లా,ఆకుమల్ల శీనుబాబు,శెట్టిపల్లి రమేష్ , నాగేశ్వరమ్మ ,సురేష్ ,గవాస్కర్, పెసల వెంకటేశ్వర్లు , వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర్లగుడిపాడు రహదారిపైకి చేరన పెన్నా వరద నీరు

**సంగం అక్టోబర్ 24 ప్రభాతవార్త** వీర్లగుడిపాడు గ్రామానికి వెళ్ళే రహదారిపైకి పెన్నా వరద నీరు చేరింది.వరద తీవ్రతతో వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలను ఆదికారులు నిలిపి వేశారు. సిఐ వేమారెడ్డి,ఎస్ఐ రాజేష్ వీర్లగుడిపాడు గ్రామానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసరమైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వరద చేరిన రహదారివద్ద బందో బస్తు ఏర్పాటు చేశారు.



## ఆటోని ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఆటోని ఢీకొని కొత్తపల్లి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న వైన్ షాపులో పనిచేస్తున్న ఇద్దరికి తీవ్రగాయాలు కావడం జరిగింది. స్థానికులు, బాధితుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం కొత్తపల్లి పెట్రోల్ బంకు వద్ద ఉన్న వైన్ షాప్ నందు షేక్ బాషా ,షేక్ షరీఫ్ లు పని చేస్తున్నారని తెలిపారు. వీళ్ల శుక్రవారం రాత్రి కొండాపురం మం డలం కొమ్మి వద్ద వెల్డింగ్ పనులు చేసేం దుకు కొత్తపల్లి నుండి బైక్ పై వెళుతుండగా పడమటి ఆర్ సి పాలెం వద్ద ఉన్న టర్నింగ్ వద్దకు వచ్చేసరికి ఆటో షామియానా కర్రలు వేసుకొని వెళుతుండగా కర్రలను గమనించకుండ ఆటోను ఢీకొనడం జరిగిందని తెలియజేశారు. వీరికి బలమైన గాయాలు కావడంతో 108 కు ఫోన్ చేయగా ఎంతసేపటికి రాకపోవడంతో వైన్ షాప్ యజమాని చిమ్మిలి అనిల్ వారిద్దరినీ చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలియజేశారు.



## కృష్ణపట్నం సర్కిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ముత్తుకూరు, అక్టోబర్ 25, ప్రభాత వార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలలో భాగంగా ముత్తు కూరు మండల కేంద్రంలోని కృష్ణపట్నం సర్కిల్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్, నోవా బ్లడ్ బ్యాంక్ సహకారంతో టిడిపి మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జునయాదవ్‌తో కలిసి సిఐ రవినాయక్ రక్తదానశిబిరాన్ని ప్రారంభించారు. కృష్ణపట్నం సర్కిల్‌పరిధిలోని మూడు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది, విద్యార్థులు, యువకులు, టిడిపి నాయకులు రక్తదానం చేసారు. ఎస్ఐలు జెపి శ్రీనివాస రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వీరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్టా విష్ణువర్ధన్ రెడ్డిచే అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమం



ముత్తుకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త మండలంలోని తాళ్ళపూడి వేదికసాయి బాబా మందిరంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యక్రమం నిర్వహణకర్త, అయ్యప్ప భక్తులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. 22వ తేదీ నుంచి వచ్చే నెల నవంబర్ 20వ తేదీ వరకు మధ్యాహ్నం వేళ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

## ఆర్టీసి బస్టాండ్‌ను పరిశీలించిన జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి



**పొదలకూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ఆర్టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి రాపూర్ డిపోకు వెళ్తున్న క్రమంలో పొదలకూరులో ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండ్‌ను శనివారం పరిశీలించారు. బస్టాండ్ చుట్టూరు గుంతల పడి ఇటీవల పడినటువంటి వర్షాలకు నీళ్లు చేరి బస్టాండ్ ఆవరణలోకి బస్సులు వచ్చి పోవాలంటే ఇబ్బందికరంగా ఉన్నందున బస్టాండ్‌ను పరిశీలించి వివిధ సమస్యలపై చర్చించారు. ఏది ఏమైనా బస్టాండ్‌ని అన్ని విధాల అభివృద్ధి చేసి బస్టాండ్‌ని ప్రయాణికులు అందరూ ఉపయోగించుకోవాలని ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రయాణించే వాళ్ళందరూ ప్రయాణాలు చేయవలసిందిగా ప్రయాణికులు అందరినీ కోరడం జరిగింది. బస్సు డ్రైవర్ల కండక్టర్లు కూడా బస్టాండ్‌లో ఒక ఐదు నిమిషాలు ఆపి పోవలెను వాళ్లకి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు రాచపూటి ధనింజయరావు, ఉపాధ్యక్షుడు చొప్ప వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు ఎక్స్ కిసాన్ మోర్చా చింత గింజల సుబ్రహ్మణ్యం, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు గురుస్వామి, ఎస్టీ మండల అధ్యక్షుడు మాణికాల కిష్టయ్య బిజెపి నాయకుడు రామ్మోహన్, యనమల మధు, ఎస్సీ మోర్చా నాయకుడు బల్లి పిచ్చయ్య, రంగారావు, బిజెపి నాయకులు అభిమానులు, బస్టాండ్ ఇన్చార్జి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే వర్షపు నీరు.. పట్టించుకునే నాధుడు కరువు



**దగదర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని మల్లయ్య మెట్ట సెంటర్ నందు నివాసం ఉంటున్న కొన్ని గృహాల దగ్గరకు నీరు వచ్చి నిలబడిపోయాయి. నివాసాల వద్ద మోకాటి లోతు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఆ నీరు కాలువలోకి పోయేదానికి సైడు కాలువబడిపోయి నీరు పోయేదానికి లేక అక్కడి నివాసితులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ నీరు రోడ్డుమీదకు చేరడం వలన మోకాటి లోతు చెరువును తలపిస్తుంది. దీంతో ఇంటికి బయటకు తిరగడానికి ఇబ్బందులకు గురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పలు అవసరాల కోసం తిరగాలంటే ఆ మోకాటి లోతు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది అంటున్నారు. అంతే కాకుండా నీరు పోయే మార్గం లేక మురికి ఏర్పడి దుర్వాంధం ఏర్పడుతుందని, తద్వారా దోమలకు ఆవాసాలకు మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వలన రోగాల భారిన పడుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. సచివాలయంకు పోయి ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తమ ఇక్కట్లను తీర్చాలని వేడుకుంటున్నారు.

## శేషు స్కూల్‌లో డెంగ్యూపై అవగాహన

**- విద్యార్థులకు సూచనలు**

**చేసిన ఆరోగ్య సిబ్బంది**



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీషన మీడియం స్కూల్ నందు శనివారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆఫీస్ స్ట్రీట్, వేదాయపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ వెంకటరావు విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి గురించి విస్తృతంగా వివరించారు. వెంకటరావు మాట్లాడుతూ డెంగ్యూ అనేది ఏడిస్ దోమ కాటు వల్ల కలిగే ప్రమాదకర వ్యాధి. దీని వల్ల తీవ్రమైన జ్వరంతో పాటు కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, చర్మంపై ఎర్రటి దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి తీవ్రత పెరిగినప్పుడు రక్తంలోని ప్లేటెట్స్ క్షీణిస్తాయి. అందుకే ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే ఎలీషా పరీక్ష ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేయించుకోవాలని తెలిపారు. అలాగే ఆయన విద్యార్థులకు సూచిస్తూ మన పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. కొబ్బరిబోండాలు, పాత టైర్లు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా ప్రతి శుక్రవారం పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ వ్యాధిని సులభంగా నివారించవచ్చు. దోమ కుట్టకుండా దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వంటివి ఉపయోగించడం అవసరం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శేషు స్కూల్ కరస్పాండెంట్ శేషు,ఏఎన్ఎం పావని, ఆశాకార్యకర్తలు యశోద, స్కూల్‌ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యసిబ్బంది ఇచ్చిన సూచనలను పాటించాలని హామీఇచ్చారు.

## పేదల కోసం పెద్ద మనసుతో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడు తోంది. నేటి ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 12 మంది నిరుపేదలకు మొత్తం రూ.14.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తమ ఆర్థిక ఇబ్బందుల్లో అండగా నిలిచిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోందని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల పక్షాన ఎల్లప్పుడూ నిలబడి, సహాయనిధి కోసం ఎవరు దరఖాస్తు చేసినా వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నాగులపుట్ట వద్ద భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం చిన్నపడుగుపాడులో ఉన్న నాగులపుట్ట వద్ద శనివారం వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డిలు ప్రారంభించారు.



అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అన్నదాన కార్యక్రమానికి నిర్వాహకులు రామిరెడ్డి దయాకర్‌రెడ్డి దగ్గరుండి భోజన సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కె. ప్రసాద్, ఉన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డిపై సోమిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**నెల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త- వైద్యం** జగన్‌రెడ్డిలో నాకు ఏదో స్పష్ట మైన తేడా కనిపిస్తోందని.. వెంటనే ట్రీట్మెంట్ చేయించాలని టీడీపీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఒక ప్పుడు నందమూరి బాల కృష్ణ అభిమాని గా ఆయన బ్యానర్లు, ఫ్లెక్సీలు మోసి నోడు ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని విచిత్రంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలి.. కానీ ఆ దమ్ములేదు, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతాడు, 2.30 గంటలు ఆపకుండా అబద్దాలతో ప్రెస్ మీట్ నిర్వహించే రాజకీయ నాయకుడు దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే ఉండరేమో అని అన్నారు. పబ్లిక్ మీటింగ్‌లో ఒక గంట స్పీచ్ ఇచ్చే వారిని చూశాం కానీ.. ఇలా ప్రెస్ పెట్టే వారిని ఎప్పుడు చూడలేదు అన్నారు. అరగంట అసెంబ్లీలో కూర్చోలేని పెద్ద మనిషి ప్రెస్ మీట్లో 2.30 గంటలు కూర్చుంటాడు. జగన్‌రెడ్డి చాదస్తం పెరగడం కాదు.. ఖచ్చితంగా ఏదో తేడా కనిపిస్తుందన్నారు. ఆపకుండా 2.30గంటలు ఒక్క నిజం లేకుండా పచ్చి అబద్దాలు మాట్లాడి రికార్డు సృష్టించాడు అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఏదైనా సాధిస్తే తన బ్లూ మీడియాలో వ్యతిరేకిస్తాడు.. ఒక్క రోజు అది తాను తెచ్చిందంటాడు. ఇలాంటి రాజకీయ నాయకుడిని గత 50 ఏళ్ల చరిత్రలో ఎప్పుడు చూడలేదు అన్నారు. జగన్‌రెడ్డి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్, తల్లి, చెల్లి ఆయనకు దూరంగా ఉన్నారు. కనీసం భారతమ్మ అయినా ఆస్పత్రికి తీసుకెళ్లి బ్రెయిన్ టెస్ట్ చేయించాలి. నాకైతే మాత్రం ఆయనలో ఏదో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే మంచి ట్రీట్మెంట్ చేయించాలని నా సలహా అని వ్యంగ్యంగ వ్యాఖ్యానించారు.

## 28న ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలి



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28వ తేది ఉదయం నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేసేలా వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని మండల వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన నియోజకవర్గ స్థాయి నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న ఉదయం 9 గంటలకు కోవూరు బజార్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ ర్యాలీలో నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, కోవూరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు కొండూరు అనిల్‌బాబు, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, వైసీపీ వలంటీర్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మావులూరు శ్రీనివాసులురెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, చిమటా శేషగిరి, వైసీపీ అధికార ప్రతినిధి యరటపల్లి మీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం






**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు కంప్యూటర్‌లో వస్తున్న సాంకేతిక అంశాలపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని గవర్నమెంట్ ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఒకేషనల్, ఇండస్ట్రియలిస్ట్‌లో భాగంగా స్థానిక వెంకటేశ్వరపురం వద్ద నుంచి పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి వారు ఇచ్చిన పలు సూచనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్‌లో వస్తున్న నూతన అంశాలను ప్రతి ఒక్కరూ ఆకళింపు చేసుకుని ఇన్‌స్ట్రక్టర్లు చెప్పే విష యాలను అవగాహన చేసుకోవాలన్నారు. ఒకేషనల్ ట్రైనీ శ్రావణి, ఫిజికల్ డైరెక్టర్లు సులోచన, స్వాతి, తదితరులు ఉన్నారు.

## దళితుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



**వింజమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** హైదరాబాద్‌లో నవంబర్ 1వ తేదీన జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. శనివారం వింజమూరులో వీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. దేశంలో నేటికి వివక్ష అణిచివేత దాడులకు వ్యతిరేకంగా వెనుకబడిన జాతుల అస్తిత్వాన్ని ఉనికిని ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేందుకు ఈ విధంగా దేశ వ్యాప్తంగా దాడులు చేసే వ్యక్తులకు శక్తులకు భయం పుట్టేలా వెనుకబడిన వర్గాలలో ఆత్మస్థైర్యం ధైర్యం నింపేలా ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం.తిరుమలేష్, జి.పెంచలరావు, జి.సంతోష్, వెంగళరావు, ప్రసన్న, మదన్, హరీష్, సాత్రేక్, హరికృష్ణ, కొండయ్య, వెంగళరావు తదితరులు ఉన్నారు.

## పంట కాలువ పూడిక తీత



**వింజమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** వింజమూరులోని ప్రధాన పంట కాలువ పూడిక తీత పనులను పంచాయతీ అధికారులు చేపట్టారు. ప్రస్తుతం ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు కాలువలకు చేరి సక్రమంగా ప్రవహించకపోవడంతో రహదారిపైకి వస్తున్నందున స్థానికులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ ఈవో కే.రామారావులు స్వయంగా పర్యవేక్షిస్తూ కాలువ పూడికతీతను చేయిస్తున్నారు. బైపాస్ రోడ్డు నుండి వచ్చే ఈ ప్రధాన కాలువ మొదటి నుండి దేవతామహల్ వరకు తీస్తున్నట్లు వారు తెలిపారు. దాంతో వర్షపు నీరు సక్రమంగా ప్రవహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ షెల్టర్ తనిఖీ



**బిట్రగుంట అక్టోబర్ 25 ప్రభాతవార్త:** బోగోలు మండలం తాటిచెట్లపాలెం లోని తుఫాన్ షెల్టర్‌ను మండల తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి శనివారం తనిఖీ చేశారు. అక్కడ వసతులపైన అరా తీశారు. తుఫాన్, భారీవర్షాలకు అవసరం అయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువుగా ఉంటుందా అని పరిశీలన చేశారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమ ఉన్నారు

## పెన్నానది పొర్లుకట్ట పరిశీలన



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామంలో ఉన్న పెన్నాది పొర్లుకట్టలను శనివారం ఇరిగేషన్ డీఈ పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డిలు నిశిత పరిశీలన చేపట్టారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాలెం, జమ్మిపాలెం, వేగూరు ప్రాంతాల్లో పెన్నానది పొర్లుకట్టలు బలహీనంగా ఉన్న నేపథ్యంలో వీటి మరమ్మతులకు గానూ ప్రభుత్వం 76 లక్షలు నిధులు విడుదల చేశారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ఉన్న పొర్లుకట్టలను అధికారుల బృందం నిశిత పరిశీలన చేపట్టారు.

## రానున్న మూడు రోజులు కీలకం.. జాగ్రత్తలు పాటించండి



**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే సోమశిల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రానున్న క్రమంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు శనివారం నెల్లూరులోని బోడిగాడితోట సమీపంలో ఉన్న నివాసాలను టీడీపీ శ్రేణులు పరిశీలించారు. ఆ ప్రాంతంలో పలు నివాసాల్లోకి పెన్నా నది వరద నీరు వచ్చి ఉండడం గమనించి వారు మంత్రికి తెలియజేశారు. వెంటనే నివాసాల్లోకి నీరు వచ్చిన వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి టీడీపీ శ్రేణులు తరలించారు. పునరావాస కేంద్రంలో బస ఉంటున్న వారిని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ పరామర్శించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితులు ఉండేందుకు వసతులు ఏర్పాటు చేయడంతో పాటు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణ టెలి కాన్ఫరెన్స్‌లో టీడీపీ శ్రేణులతో అధికారులతో మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజులు కీలకమని, భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా సోమశిల జలాశయం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేసుకుంటూ ప్రజలకి ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలంటూ మంత్రి నారాయణ అటు అధికారులకు, ఇటు టీడీపీ శ్రేణులకు సూచించారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి



**జలదంకి, అక్టోబర్25, ప్రభాతవార్త:** నాగులచవితి పండుగను శనివారం జలదంకి మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసంలో నాల్గవరోజు వచ్చే ఈవేడుకను మహిళలు ,బాలికలు నియమనిష్టలతో పూజలు చేశారు. ఉదయంవేళ పుట్టలకు పాలుపోసిన అనంతరం ప్రసాదాలు పసుపు, కుంకుమ వంటివాటిలో పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టచుట్టు ప్రదక్షణలుచేసి నాగపూజ చేశారు. దోషాలు తొలగాలని వేడుకున్నారు. సంతానంలేనివారు ప్రత్యేకంగ నాగదేవతను వేడుకోవడం కనిపించింది. పుట్టలవద్దనుంచి తిరుగుప్రయాణంలో వడపప్పు, సజ్జలు సలిపిండి వంటి ప్రసాదాలు పంపిణిచేస్తు నివాసాలకు చేరుకున్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కార్మికులు బైకు ర్యాలీ




**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్య పరిష్కరించాలని కోరుతూ శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య జండా ఊపి ప్రారంభించారు. కావలి ఏరియా వైద్యశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కార్మికులకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కారుణ్య మరణాలను అమలు చేయాలని మరణించిన రిటైర్డ్ అయిన కార్మికులు కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, డైలీ వేజ్ లో పనిచేస్తున్న కార్మికులను ఔట్సోర్సింగ్ లో తీసుకోవాలని, థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలని, ఐ ఆర్ పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేకుంటే నవంబర్ 3వ తేదీన సమ్మె చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య కార్యదర్శి టి.వెంకటేష్ ఏఐటీయూసీ నాయకులు వై.రవి, పి.శ్రీను, సిపిఐ నాయకులు దమ్ము దుర్గా బాబు, ఎం.వెంకటేశ్వర్లు, చేవూరు కొండయ్య, గుంజి శ్రీను, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ ప్రవర్తన కలిగి ఉండాలి




**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఖైదీలు నేర ప్రవృత్తికి దూరంగా ఉండి సత్ ప్రవర్తన కలిగి ఉండాలని కావలి అడిషనల్ ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ పిలుపునిచ్చారు. కావలి మండల న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి సబ్ జైల్ నందు ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆయన ఖైదీల కేసుల పూర్వపరాలను అడగి తెల్సుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించ నున్నట్లు వెల్లడించారు. వారికి అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెల్సుకున్నారు. ఇందులో భాగంగా లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి మాట్లాడారు ఖైదీలు వ్యసనాలకు, నేరాలకు దూరంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ చిన్న సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలి



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా తుఫాన్ హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష మండలంలోని పోతిరెడ్డిపాలెం, ఇనమడుగు, కోవూరు ప్రాంతాల్లో ఉన్న ఉన్నత పాఠశా లలను నిశిత పరిశీలన చేపట్టారు. ఎంపిక చేసిన ఈ పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, ఈ ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం సిరిపురం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ నాగదేవత పుట్ట మందిరము వద్ద నాగుల చవితి వేడుకలు మహిళలు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. నాగదేవత పుట్టానుఅలంకరించి పూలతో, పసుపు, కుంకుమలతో అందంగా తీర్చిదిద్దారు. ఉదయం నుంచే మహిళలు నైవేద్యాలు సిద్ధం చేసుకొని పుట్ట వద్ద పాలు, గుడ్లు పోసి నాగదేవతను పూజించారు. పుట్ట చుట్టూ దారంతో కట్టి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు ఉపవాసాలు ఉండి కుటుంబ సభ్యుల క్షేమం, సుఖశాంతుల కోసం ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనడంతో ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మందిర వ్యవస్థాపకులు కాకి నాగేశ్వరరావు మాట్లాడారు నాగులచవితి పండుగకు మన సంప్రదాయంలో ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేశారు. నాగదేవతను పూజించడం ద్వారా కుటుంబానికి శుభసంపదలు, ఆరోగ్యం కలుగుతాయని విశ్వసిస్తారు. నాగదేవత పుట్ట వద్దకు వచ్చిన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించడం జరిగింది .

## వైభవంగా నాగులచవితి వేడుకలు



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని చిన్న పడుగు పాడు, పెళ్లకూరు కాలనీ, రాళ్ల మిట్ట ప్రాంతాల్లో నాగులపుట్ట వద్ద శనివారం నాగులచవితి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రాత: కాలమునే మహిళలు పుట్ట వద్దకు వచ్చి పాలు పోసి పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. స్థానిక చిన్న పడుగుపాడులోని నాగులపుట్ట వద్ద రామిరెడ్డి దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూలంగి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగం బ్యారేజి వద్ద పరవళ్ళు తొక్కుతున్న పెన్నమ్మ



సంగం అక్టోబర్ 25 ప్రభాతవార్త సంగం బ్యారేజి వద్ద పెన్నమ్మ పరవళ్ళు తొక్కుతోంది. సోమశిల వరద, బీరాపేరు, బొగ్గేరు, వాగులతో కలిసి లక్షా మూడువేల క్యూసిక్కుల వరద నీరు అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. పెన్నా పరివాహ ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తంచేశారు. దీనికితో 28, 29తుఫాన్ అని ప్రచారమాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం కావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.

## బాధిత కుటుంబానికి స్వర్ణ భారత్ ట్రస్టు ఆర్థిక సహాయం



**వింజమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త** వింజమూరు మండలం చాకలకొండ పంచాయతీ గోళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్‌తో పాటు భార్యా బిడ్డలు కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే. బాధిత కుటుంబాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆ కు టుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి స్వర్ణ భారత్ ట్రస్టు సభ్యులు గడ్డం ప్రసాద్ ద్వారా మండల బీజేపీ అధ్యక్షుడు అంబటి ఈశ్వర్‌రెడ్డి తెలుగుదేశంమండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, మేకపాటి మాల్యాద్రి నాయుడు ద్వారా గోళ్ళ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆయన తనయ ఎం.దీప్తి వెంకట్‌లు సంఘటన విషయాన్ని తెలుసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని వెంటనే తమను గ్రామానికి వెళ్లి తమ తరుపున ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని త్వరలోనే గోళ్ళవారిపల్లె గ్రామానికి స్వయంగా వస్తామని బాధితకుటుంబానికి తెలియ జేయాలన్నారు. వెంకయ్య నాయుడుకు ఉదయగిరి ప్రాంతంప ఎనలేని మమకారం ఉందని, ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందికలిగిన తీర్చేందుకు ముందుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల కిరణ్, స్థానిక నాయకులు గోళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కాకర్ల ట్రష్టు ద్వారా అన్నదాన కార్యక్రమం

**కలిగిరి, అక్టోబర్25, ప్రభాతవార్త;** కలిగిరి మండల తాసిల్దారుయ కార్యాలయం ఆవరణంలో ఆదివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాకర్ల ట్రష్టు ఓ ప్రకటనలో తెలిపారు. యుయస్ఏ లోని అట్లాంటకుచెందిన స్వర్గీయ మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం నిర్వహించే ఈకార్యక్రమంలో ప్రజలు అందరూ పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాలొంటారని, ప్రజలందరూ పాల్గొనాలని కాకర్ల ట్రష్టు ఓ ప్రకటనలో తెలియ జేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**కోవూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త** : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తుఫాన్ హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోవూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి , జిల్లా పరిషత్ సీఈవో మోహన్‌రావు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కోవూరు ఎంపీడీవో కార్యాలయంలో ఐదు మండలాల అధికారులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తీర ప్రాంత గ్రామాలైన ఇందుకూ రుపేట, విడవలూరు, కోవూరు మండలాలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు తుఫాన్ హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో పునరావాస కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వాటిలో విద్యుత్, నీరు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ముందు జాగ్రత్త చర్యగా పెన్నానది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే వారిని పునరావాస కేంద్రాలకు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ఉన్నారు.

## రాపూరు చిట్వేలి ఘాట్ రోడ్డులో పోంచి వున్న ముప్పు

### ..పట్టించుకోని అర్ అండ్ బీ అధికారులు



**రాపూరు, అక్టోబరు25ప్రభాతవార్త** రాపూరు..చిట్వేలిఘాట్ రోడ్డులోని అర్ అండి బిరోడ్డు దెబ్బతిని ప్రమాదం పోంచి వుంది. గతంలోనే ఈ రోడ్డు బాగా దెబ్బతిని వుండగా ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఘాట్ రోడ్డులో పలు మలుపుల వద్ద రోడ్డు కుంగి పో యింది. రాత్రి సమయాలలో వచ్చే వా హనాలకు ఈ గుంతలు కనపడే అవ కాశం లేదు దీంతో ఎప్పుడు ఏ ప్రమా దం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు. అయితే రోడ్డు దెబ్బతిన్న చోట మరమత్తులు నిర్వహించాల్సి న ఆర్ అండ్ బి అధికారులు అసలు రాపూరు మండలంలో వున్నారో, లేరో తెలియని పరిస్థితి. దెబ్బతిన్న రోడ్డు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం కాని, రాత్రి సమయాలలో వాహన దారులు గుర్తించేలా రేడియం స్టిక్కర్లు కానీ ఏర్పాటు చేయాల్సి న ఆర్ అండ్ బీ అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఈ ఘాట్ రోడ్డులో 2009లో బస్సు పడిన సంఘటనలో 14 మంది మృతి చెందారు. అనంతరం పలు ప్రమాదాలలో బస్సు లు ఇతర వాహనాలు లోయలోకి పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారైనా స్పందించి దెబ్బతిన్న ఈ రోడ్డుకు మరమత్తు నిర్వహించి ఆర్ అండ్ బీ అధికారులు రాపూరులో విధులు నిర్వహించేలా చూడాల్సి న అవసరం ఎంతైనా వుంది.

## నెల్లూరు సబ్ - రిజిస్ట్రారు కార్యాలయముపై వచ్చిన అవినీతి ఆరోపణలపై వివరణ

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** నెల్లూరు సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయముపై వచ్చిన అవినీతి ఆరోపణలు విషయమై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సబ్ రిజిష్టర్ లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారని ఈ సందర్భంగా నెల్లూరు సబ్ -రిజిస్ట్రారు విజయరాణి శనివారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ప్రజలకు తెలియజేయట ఏమనగా ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు పారదర్శక పారిపాలన నిమిత్తమై దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రవేశపెట్టిన కార్డు 2.0 సాఫ్ట్వేర్ ప్రకారం దస్తావేజుల తయారీ, మార్కెటు విలువ విషయము అన్నియూ (డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ. రిజిస్ట్రేషన్. ఏపి. జిఒవి. ఐన్) అను వెబ్సైట్ నందు పొందిపరిచియున్నారని తెలియపరిచారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్ తయారీ, దస్తావేజుల వివరములను ప్రజలే ఆన్లైన్ నందు డేటా పూరించుకొని రిజిస్ట్రేషన్ సమయము కూడా స్లాట్ బుక్ చేసుకొని సదరు నిర్ణీత సమయములో రిజిస్ట్రేషన్ నిమిత్తము దస్తావేజులను సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయములో దాఖలు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించియున్నరని తెలిపారు. సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయము నందు దాఖలు చేసిన దస్తావేజులను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయడమా లేదా రిజిస్ట్రేషన్ నిరాకరించుకొనుటకు నెల్లూరు జాయింటు సబ్‌రిజిస్ట్రారు వారే నిర్ణయించవలసినదని పేర్కొన్నారు. యావత్తు ఆన్లైన్ ప్రక్రియ అయినందున ,ఎక్కడైననూ కార్యాలయ సిబ్బంది అవినీతికి పాల్పడే అవకాశము లేదని, ప్రస్తుతము దస్తావేజుల లేఖరుల లైసెన్స్ విధానము లేనందున ఏ వ్యక్తి అయినా దస్తావేజు తయారు చేసుకొనవచ్చునని వివరించారు. అట్టి సందర్భములో కొందరు వ్యక్తులు దస్తావేజు తయారి విషయములో మధ్యవర్తులుగా వ్యవహరించి కార్యాలయము పేరున అవినీతి సొమ్మును వసూలు చేయుటకు ఆస్కారం కలదని ,ఎవరైనా రిజిస్ట్రారు కార్యాలయము పేరుతో అవినీతి సొమ్ము వసూలు చేసిన యెడల అట్టి విషయమును జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి దృష్టికి తీసుకువచ్చిన యెడల అట్టి వారిపై జాయింటు సబ్ రిజిస్ట్రారు వారు చర్యలు తీసుకొనబడునని స్పష్టంగా తెలియజేసారు. రిజిస్ట్రేషన్ కార్యాలయములో ప్రభుత్వము వారు నిర్దేశించిన రుసుములు ఆన్లైన్ చలానా ద్వారా చెల్లించవలెనే గానీ రొఖ్ఖముగా ఎవరికి చెల్లించవలసి అవసరము లేదని స్పష్టం చేశారు. ఏవైనా దళారులు గానీ, మధ్యవర్తులు గానీ, అవినీతి సొమ్ము కోరిన యెడల ప్రజలు నిరాకరించవలెను. అట్టి విషయములను నెల్లూరు జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి దృష్టికి తీసుకువచ్చిన యెడల అట్టి వారిపై తగు చర్యలు తీసుకొనబడును. కక్షదారులకు దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏలాంటి ఇబ్బంది కలిగిననూ వెంటనే జాయింటు సబ్‌రిజిస్ట్రారు నెల్లూరు వారి దృష్టికి తీసుకొని వచ్చిన యెడల అట్టి వాటిని పరిష్కరించుటకు ప్రజలు సహకరించగలరని మనవిచేస్తున్నాము.

## రూ.4.60 కోట్లు దాటిన సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే



**నెల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరులోని వేదాయపాలెం కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో 36 మందికి రూ.44.40 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పది హేను రోజులకు పలువురికి చెక్కులు తెచ్చి ఇస్తూనే ఉన్నామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మా నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.4.60 కోట్లకు పైగా ఆర్థిక సాయం మంజూరు చేయించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చినా ఆమోదించి ఆర్థిక సాయం చేయడంలో ముందున్న సీఎం నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## వర్చువల్‌గా స్త్రీ నిధి 20వ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఏ కార్యాలయంలో స్త్రీ నిధి 20వ సర్వసభ్య సమావేశం వర్చువల్‌గా విజయవాడ నుండి లైవ్‌లో జరిగింది. అందులో భాగంగా నెల్లూరు జిల్లా నుండి ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగా రాజకుమారి, స్త్రీ నిధి జిల్లా ఏజిఎం పి.కామాక్షయ్య, స్త్రీ నిధి క్లస్టర్ మేనేజర్లు, 37 మండలాల సమాఖ్యల నుండి అధ్యక్షులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో స్త్రీ నిధికి సంబందించి కొన్ని ముఖ్యమైన విషయాలు చర్చించి అమలుకు చేయుటకు ఆమోదించడం జరిగినది. అందులో భాగంగా స్త్రీ నిధి ఋణం ఒక ఎస్‌హెచ్‌జికి 5లక్షల నుండి 8లక్షల వరకు ఋణ పరిమితి పెంచడం, ఒక ఏ గ్రేడ్ గ్రామసంఘానికి 75లక్షల ఋణ పరిమితి నుండి 1కోటి రూపాయలు వరకు పెంచడం జరిగిందని, ఎన్టీఆర్ విద్యా లక్ష్మి, ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాల ద్వారా 4శాతము వడ్డీకే మహిళకు స్త్రీ నిధి ద్వారా ఋణ సదుపాయం కల్పించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు విరివిగా స్త్రీ నిధి రుణాలు కేటాయించడం ఈ ఆర్థిక సంవత్సరం మన జిల్లా లక్ష్యాలన్నీ 300కోట్లకు పెంచడం, ఈ యొక్క అవకాశాన్ని ప్రతి పేద మహిళ ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్ఈఆర్‌పి సిఈఓ వాకాటి కరుణ ఐఏఎస్ స్త్రీ నిధి ఎండి హరిప్రసాద్ కోరారు.

## మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరని లోటు



**దగదర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరని లోటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులతో కలిసి దగదర్తిలోని మాలేపాటి నివాసానికి వెళ్లిన



వారు..ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ దగదర్తి మండల అధ్యక్షుడిగా, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీకి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించారన్నారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేయడమే గాక మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. మాలేపాటి అన్న కుమారుడు మాలేపాటి భానుచందర్ మృతి చెందిన 24 గంటలు గడవక ముందే సుబ్బానాయుడు కూడా మరణించడం చాలా బాధాకరమని, ఎంతో ఆత్మీయంగా ఉండే కుటుంబ సభ్యుడిని కోల్పోయామని పేర్కొన్నారు. సుబ్బానాయుడు పార్టీ పట్ల చూపిన నిబద్ధత, ప్రజలకు సేవ చేయాలన్న తపన అందరికి ఆదర్శమని చెప్పారు. ఈ కష్టకాలంలో మాలేపాటి రవీంద్ర నాయుడు ఆయన పెద్ద కుమారుడైన నరేష్ నాయుడికి మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడైన లోకేష్ నాయుడికి ఆయన కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరి, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. అంతే కాకుండా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాలేపాటి భానుచందర్ కుమారుడైన నెలల బిడ్డని ఒడిలోకి తీసుకొని బొజ్జగించింది. మాలేపాటి భానుచందర్ కూటమి ప్రభుత్వం గెలిచేదానికి అహర్నిశలు కష్టపడ్డారని ఇంత చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమని తెలియజేశారు. మాలేపాటి నరేష్‌నాయుడు, మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు లోకేష్ నాయుడు, మేము మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కంచర్ల సునీల్, కంచర్ల కృష్ణ, కంచర్ల సతీష్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుషుమ్న క్రియా యోగ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి

### - ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** సుషుమ్న క్రియా యోగా ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో సుషుమ్న క్రియా యోగా ధ్యానం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 4న సాయంత్రం 5గంటలకు నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో పూజ గురువులు శ్రీశ్రీశ్రీ ఆత్మానందమయి అమ్మ గారిచే సుషుమ్న క్రియా యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. స్పిరిచ్యువల్ నాడికి సంబంధించిన ఈ యోగ క్రియ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. క్రియా యోగ ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పాల్గొంటున్నారని, జిల్లా వాసులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎంతో సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం ద్వారా క్రియా యోగా విశేషాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. నవంబర్ 4న జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ పత్రిక సంపాదకులు అధినేత శివప్రభాత్‌రెడ్డి, నిర్వాహకులు శ్రుతు కీర్తి, ప్రశాంతి, శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మన్నెమాల



**కావలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం, మన్నంగిదిన్నె గ్రామానికి చెందిన మార్నెరెడ్డి వెంకారెడ్డి, కామేశ్వరమ్మ దంపతుల కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, శివదీప్తి ల వివాహమహోత్సవం నెల్లూరులోని విజయమహాల్ గేట్ వద్ద ఉన్న ఎంసీఎస్ కళ్యాణ మండపం నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కావలి సీనియర్ నాయకులు, కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తట్టవర్తి రమేష్ ని అభినందించిన డి.ఎస్.పి శ్రీధర్





**కావలి, అక్టోబర్ 25, ప్రభాత వార్త:** ఆర్యవైశ్య ప్రముఖులు, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట్ట వర్తి రమేష్ ఆధ్వర్యంలో కావలి పట్టణ పరిధిలోని పోలీస్ సిబ్బందికి రైన్ కోట్లను అందజేసిన సందర్భంగా డిఎస్పి పి.శ్రీధర్ అభినందనలు తెలియజేశారు. తటవర్తి రమేష్ స్వీయ నిధులతో శనివారం కావలి పట్టణ పోలీసులకు 200 మందికి నాణ్యమైన రైన్ కోట్లను కావలి డిఎస్పి కార్యాలయం నందు డి.ఎస్.పి శ్రీధర్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా డిఎస్పిశ్రీధర్ మాట్లాడారు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో పోలీ సులకు రైన్ కోట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు వర్షాకాలంలో పోలీసులు నిబద్ధతతో విధులనునిర్వర్తించేందుకు ఈ రైన్ కోట్లు ఎంతగానో ఉపయో గపడ తాయని తెలియజేశారు. గతంలో కూడా ట్రాఫిక్ పోలీసులకు టోపీలు, కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. తటవర్తి రమేష్ రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి అందరి మన్నలను పొందాలని కోరారు. తటవర్తి రమేష్ మాట్లాడారు అన్ని శాఖల కంటే పోలీస్ శాఖ ప్రత్యేకమైనదని ఎండనక వాననక ఎంతో కష్టపడుతుంటారని వారికి తనవంతు సహాయంగా డిఎస్పి శ్రీధర్ కోరిక మేరకు రైన్ కోట్లనుఅందజేయడం జరిగిందని తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఒరుగంటి రామకృష్ణ, ట్రెజరర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్యవైశ్యులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, పోతుగంటి శ్రీకాంత్, తట్టువర్తి వాసు, సునీల్ ,గాదం శెట్టి మధుసూదన్ రావు, ఆర్యవైశ్యులు మరియు సిఐలు ఫిరోజ్, గిరిబాబు, రాజేశ్వరరావు, పాపారావు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్నానది పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయండి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త** తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పెన్నా నది పుర్ల కట్టల పనులు వేగవంతం చేయాలని అధికారులు అందుబాటులో ఉంటూ తీర ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామ వద్ద పెన్నా నది పొర్లుకట్ట పటిష్టతను శనివారం పరిశీలించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గ్రామస్తులతో కలిసి కాలినడకన పెన్నా పొర్లుకట్ట వద్దకు చేరుకున్నారు. 2021లో పొర్లు కట్టకు గండి పడి నిడుముసలి, కుడితిపాళెం, గంగపట్నం, రాముడు పాలెం, ముదివర్తి పాళెం గ్రామాల జల దిగ్బంధంలో చిక్కుకొని ప్రజలు అష్ట కష్టాలు పడ్డ సంఘటనలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెన్నా కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసేలా జిల్లా అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబునాయుడుకి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రానున్న భారీ వర్షాలు, ఎగువనున్న సోమశిల నుంచి పెన్నా నదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరమ్మత్తులే కదా అని నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదన్నారు. వాతావరణ శాఖ తుఫాన్‌హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో ప్రజలను విపత్తు నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర ముందస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల వరద కోతకు గురయ్యే ప్రమాదముందని ట్రాక్టర్లు జేసీబీ లాంటి వాహనాలను అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి సహాయక చర్యల్లో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరుకళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పొన్నబోయిన చెంచు కిషోర్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్‌రెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈఈ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కానిస్టేబుల్ విధులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుల్స్, డీఎస్పీలు, పోలీసు అధికారులతో స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. కోర్టు కానిస్టేబుళ్ల విధులు, ముఖ్యమైన కేసులో అభియాగ పత్రాలు దాఖలు, సీసీ నెంబర్ల, సమన్స్, వారెంట్‌లు అమలు, న్యాయస్థానాలకు హాజరవ్వడం, మరింత సమర్థవంతంగా కోర్టు విధులు నిర్వహించడానికి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కానిస్టేబుళ్ల పోలీసు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మానవతాదృక్పథం, సున్నితంతోకూడిన క్లిష్టతరమైన విధులు వారివని, సమయపాలన, నిబద్ధత విధులు నిర్వహించాలిన్నారు. కోర్టు సమన్స్, బెయిలబుల్ వారెంట్ల అమలు విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, కోర్టు ఆదేశాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని, వారెంట్లు పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, వాటి అమలుపై రిపోర్టులు సమర్పించాలని సూచించారు. ప్రతి నెల సబ్ డివిజన్ స్థాయిలో సంబంధిత విచారణ పోలీసు, లీగల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి కేసు పూర్తి వివరాలను సిసిటిఎన్ఎస్‌లో తప్పక అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, మహిళా స్టేషన్ డీఎస్పీలు, డిసిఆర్‌బి సిఐ, పిసిఆర్ సీఐలు, కోర్టు లైజన్ ఎస్ఐ కోర్టు కానిస్టేబుల్స్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నాగేంద్రుడుకి పుట్టా దంపతుల పూజలు



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగమాంబపురం పంచాయితీలోని కొట్టాలు గ్రామంలో నా గుల చవితి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆల యం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి ఉపవాసాలు ఉండి గ్రామస్తులుతో కలిసి పుట్ట వద్ద ప్రదక్షణలు చేశారు. పుట్ట లోపాలు ,గుడ్లు ,చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగేంద్రుడుకు సమ ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల కుజ దోషం, కాల సర్పదోషాలు, తొలగిపోతాయని తెలిపారు. నాగుల చవితి రోజున నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని, నాగదేవత ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని నాగేంద్రుడ్ని ప్రార్ధిం చినట్లు సుబ్రమణ్యంనాయుడు తెలిపారు.